క్లుప్తంగా

కేజీబీవీ దరఖాస్తుల స్వీకరణ

సింహాద్రిపురం : మండలంలోని కస్తూర్బా గాంధీ బాలికల విద్యాలయ ప్రవేశాలకు ఈనెల 12 నుంచి దరఖాస్తులు స్వీకరించనున్నట్లు నిడివెల కస్తూర్బా ప్రిన్సిపాల్ గురుదేవి తెలిపారు. 2024–25 సంవత్సరానికి 6వ తరగతి, ఇంటర్మీడియట్ మొదటి సంవత్సరం ప్రవేశాలతో పాటు 7, 8, 9 తరగతుల్లో మిగిలిపోయిన సీట్ల భర్తీ కోసం దరఖాస్తులు చేసుకోవాలన్నారు. అనాథలు, బడిమానేసిన పిల్లలు, ఎస్సీ, ఎస్టీ, బీసీ, మైనార్టీ బాలికలు మాత్రమే దరఖాస్తు చేసుకోవాలని తెలిపారు. మరిన్ని వివరాలకు 9948454910 నంబరును సంప్రదించాలన్నారు. ఆన్‌లైన్‌లో http://apkgbv.apcfss.in వెబ్‌సైట్ నందు దరఖాస్తు చేసుకోవచ్చన్నారు.

అభివృద్ధిలో ఆదర్శంగా చక్రాయపేట



వ్యవసాయ గోడౌన్‌ను ప్రారంభిస్తున్న వైఎస్ కొండారెడ్డి

చక్రాయపేట : అభివృద్ధి, సంక్షేమంలో చక్రాయపేట ఆదర్శంగా నిలుస్తోందని మండల ఇన్‌చార్జి వైఎస్ కొండారెడ్డి తెలిపారు. మంగళవారం ఆయన చక్రాయపేటలో రూ.3 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ జూనియర్ కళాశాల, రూ.కోటితో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ గోడౌన్‌ను ప్రారంభించి మాట్లాడారు. రైతులు తాము పండించిన పంటలను నిలువ ఉంచుకునేందుకు గోడౌన్ ఎంతో ఉపయోగకరంగా ఉంటుందన్నారు. 2008లో నాటి ముఖ్యమంత్రి మహానేత వైఎస్ రాజశేఖరరెడ్డి చక్రాయపేటకు ప్రభుత్వ జూనియర్ కళాశాలను మంజూరు చేశారన్నారు. అనంతరం వచ్చిన ప్రభుత్వాలు ఈకాలేజీకి భవణాలు నిర్మించే విషయమై పట్టించుకోలేదన్నారు. మళ్లీ జగనన్న ముఖ్యమంత్రి అయ్యాక రూ.3 కోట్లు నిధులు మంజూరు కావడంతో పక్కాగా శాశ్వత భవనాలు మంజూరు చేశాడన్నారు. కార్యక్రమంలో జడ్పీటీసీ సభ్యుడు శివప్రసాదరెడ్డి, సర్పంచ్ హర్షాద్, ఎంపీటీసీ లీలావతి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ దేవ, కో ఆప్షన్ సభ్యుడు గౌసలాదం, మండల ఉపాధ్యక్షుడు అబ్దుల్ గఫూర్, పార్టీ నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

పర్యావరణంపై అవగాహన కలిగి ఉండాలి

పులివెందుల టౌన్ : పర్యావరణంపై విద్యార్థులు అవగాహన కలిగి ఉండాలని ఎస్‌జీసీ అకడమిక్ మానటరింగ్ ఆఫీసర్ ప్రభ అన్నారు. మంగళవారం పట్టణంలోని స్వామి వివేకానంద, నలంద ప్రైవేట్ పాఠశాలలను ఆమె సందర్శించారు. ఆయా పాఠశాలలో చదువుతున్న 10వ తరగతి విద్యార్థులకు పర్యావరణం–మన బాధ్యత, ఎకోక్లబ్స్ పై అవగాహన కల్పించారు. కార్యక్రమంలో ఎస్‌జీసీ క్లస్టర్ కో ఆర్డినేటర్ సూర్యచంద్రారెడ్డి, పులివెందుల ఎంఈఓ 2 రామానాయుడు, పాఠశాలల కరస్పాండెంట్‌లు, ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

స్వేచ్ఛగా ఓటు హక్కు వినియోగించుకోండి



కమలాపురం పట్టణంలో కవాతు నిర్వహిస్తున్న కేంద్ర బలగాలు

కమలాపురం : త్వరలో జరగనున్న సార్వత్రిక ఎన్నికల్లో ప్రతి ఒక్కరూ తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించుకోవాలని కమలాపురం సీఐ రామకృష్ణారెడ్డి, ఎస్ఐ హృషికేశ్వర్‌రెడ్డి తెలిపారు. జిల్లా ఎస్పీ సిద్దార్థ్ కౌశల్ ఆదేశాల మేరకు పట్టణంతో పాటు పెద్దచెప్పలి తదితర గ్రామాలలో కేంద్ర బలగాలతో కవాతు నిర్వహించి మాట్లాడారు. ప్రశాంత, స్వేచ్ఛాయుత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు అన్ని చర్యలు చేపడతామన్నారు. ప్రతి ఓటరు తమ ఓటు హక్కును స్వేచ్ఛగా వినియోగించు కోవాలని పోలింగ్ ముగిసే వరకు ఎలాంటి అవాంఛనీయ సంఘటనలు జరగకుండా ప్రశాంత వాతావరణం కల్పిస్తామని ప్రజలకు భరోసా కల్పించారు. కార్యక్రమంలో అసిస్టెంట్ కమాండెంట్ విజయ్ కుమార్, పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

ఎర్రగుంట్ల : వచ్చే సార్వత్రిక ఎన్నికల్లో ఓటర్లు తమ ఓటు హక్కును స్వచ్ఛందంగా వినియోగించుకోవాలని ఎర్రగుంట్ల పట్టణ సీఐ ఈశ్వరయ్య తెలిపారు. మంగళవారం ఎర్రగుంట్ల పట్టణం, పోట్లదుర్తి, చిలంకూరుపల్లి, దండుపల్లిలలో పోలీస్ కవాతు నిర్వహించారు. మండల పరిధిలోని అన్ని సమస్యాత్మక గ్రామాలలో ఓటర్లు ఓటు హక్కును స్వేచ్ఛంగా వినియోగించుకునేందుకు పోలీస్ బలగాలు తోడుగా ఉంటాయన్నారు. కార్యక్రమంలో ఎస్ఐలు భాస్కర్‌రెడ్డి, చిరంజీవి, కమాండర్ జితేందర్‌కుమార్, సిబ్బంది పాల్గొన్నారు.

బాడీబిల్డింగ్ పోటీల్లో సత్తా

కడప స్పోర్ట్స్: కడపలో ఈనెల 10వ తేదీన నిర్వహించిన 1వ రాయలసీమస్థాయి బాడీబిల్డింగ్ పోటీల్లో డీఎస్ఏ జిమ్‌సెంటర్ క్రీడాకారుడు డి. సునీల్ మూడోస్థానం సాధించాడు. ఈ సందర్భంగా ఆయన్ను డీఎస్‌డీఓ కె. జగన్నాథరెడ్డి అభినందించారు. రాయలసీమస్థాయిలోమూడో స్థానంలో నిలవడం సంతోషంగా ఉందన్నారు.

అభివృద్ధి, సంక్షేమం దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం

ఘనంగా వైఎస్సార్‌సీపీ ఆవిర్భావదినోత్సవ వేడుకలు



పులివెందులలో వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరిస్తున్న వైఎస్ మనోహర్‌రెడ్డి



ఎర్రగుంట్లలో పార్టీ జెండాను ఎగురవేస్తున్న పార్టీ నాయకులు

పులివెందుల టౌన్ : అభివృద్ధి, సంక్షేమం దిశగా వైఎస్సార్‌సీపీ ప్రభుత్వం పాలన సాగిస్తోందని మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి తెలిపారు. పులివెందులలో మంగళవారం వైఎస్సార్‌సీపీ 14వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలను ఘనంగా నిర్వహించారు. స్థానిక వైఎస్ రాజారెడ్డి భవన్(పాత ఎమ్మెల్యే) కార్యాలయంలో మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్, వైస్ చైర్మన్ హాఫీజ్‌లతో కలిసి వైఎస్సార్ సీపీ జెండాను ఆవిష్కరించారు. అనంతరం ఆవిర్భావ దినోత్సవ కేక్‌ను కట్‌చేసి అందరికి పంచిపెట్టారు. కార్యక్రమంలో నూరుబాషా సంఘ అధ్యక్షుడు ఓ.రసూల్, వైఎస్సార్‌సీపీ వాణిజ్య విభాగపు రాష్ట్ర కార్యదర్శి గంగల వీరాంజనేయులు, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, కో ఆప్షన్ మెంబర్ దాసరి చంద్రమౌళి, కౌన్సిలర్లు, మాజీ కౌన్సిలర్లు, వైఎస్సార్‌సీపీ నాయకులు అభిమానులు పాల్గొన్నారు.

వేంపల్లెలో..

వేంపల్లె : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రిలు కేక్ కట్ శుభాకాంక్షలు తెలుపుకున్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ మహానేత వైఎస్ రాజశేఖర్‌రెడ్డి ఆశయ సాధనకు, పేద ప్రజల అభ్యున్నతి కోసం వైఎస్సార్‌సీపీని ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి స్థాపించాడన్నారు. కార్యక్రమంలో ఏపీ హజ్ కమిటీ డైరెక్టర్ మునీర్, ఏపీ సివిల్ డైరెక్టర్ షబ్బీర్, యూత్ కన్వీనర్ రవిశంకర్‌గౌడ్, మాజీ సొసైటీ అధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ డైరెక్టర్ రామకృష్ణారెడ్డి, ఎంపీటీసీలు తదితరులు పాల్గొన్నారు.

ఎర్రగుంట్లలో..

ఎర్రగుంట్ల: స్థానిక పార్టీ కార్యాలయంలో జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ ఎం.సుధీర్‌రెడ్డి ఆధ్వర్యంలో మున్సిపల్ చైర్మన్ ఎం.హర్షవర్ధన్‌రెడ్డి పార్టీ నాయకులు, కార్యకర్తల అభిమానుల మధ్య పార్టీ జెండాను ఎగుర వేసి కేక్‌ను కట్ చేశారు. కార్యక్రమంలో మండలం, పట్టణ పరిధిలోని పార్టీ నాయకులు కౌన్సిలర్లు, కో–ఆప్షన్ సభ్యులు కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. అలాగే ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మండల వ్యాప్తంగా పార్టీ సంబరాలు చేసుకున్నారు.

జమ్మలందుగులో..

జమ్మలమడుగు : స్థానిక వైఎస్సార్‌సీపీ కార్యాలయంలో చైర్‌పర్సన్ వేల్పుల శివమ్మ, హస్త కళల అభివృద్ధి చైర్మన్ బడిగించల విజయలక్ష్మిలు కేక్ కట్ చేసి కార్యకర్తలకు పంపిణి చేశారు. కార్యక్రమంలో మార్కెట్ యార్డు చైర్మన్ రమణారెడ్డి, వైస్ చైర్మన్ సింగరయ్య, పోచిరెడ్డి మార్షల్‌శ్రీను తదితరులు పాల్గొన్నారు.

ముద్దనూరులో..

ముద్దనూరు : స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో పార్టీ మండల కన్వీనర్ శ్రీధర్‌రెడ్డి, పార్టీ నాయకులు విశ్వనాథరెడ్డిలు తదితరులు పార్టీ కార్యాలయం ముందు జెండా ఆవిష్కరించారు. కార్యక్రమంలో బాలవీరయ్య, గోపాలకృష్ణ, దస్తగిరి, రమేష్‌రెడ్డి, సూర్యమునిరెడ్డి, రామాంజులరెడ్డి, పుల్లయ్య, రామయ్య తదితరులు పాల్గొన్నారు.

వీరుపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : స్థానిక పార్టీ కార్యాలయంలో మండల అధ్యక్షుడు రఘునాథరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ జెండాను ఎగురవేసి మిఠాయిలు పంచిపెట్టారు. కార్యక్రమంలో యరమలపల్లె సర్పంచు సౌజన్యరెడ్డి, మాజీ ఎంపీటీసీ రవి, గోనుమాకులపల్లె మాజీ సర్పంచు పుల్లారెడ్డి, నాయకులు ప్రతాప్‌యాదవ్, శ్రీనివాసుల్‌రెడ్డి, బ్రహ్మానందరెడ్డి, వెంకటరామిరెడ్డి, చంద్రారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చెన్నూరులో..

చెన్నూరు : స్థానిక పార్టీ కార్యాలయంలో మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఎంపీపీ చీర్ల సురేష్ యాదవ్, సీనియర్ నాయకులు గణేష్‌రెడ్డిలు పార్టీ జెండాను ఎగురవేశారు. కార్యక్రమంలో వైయస్సార్ సిపి నాయకులు కార్యకర్తలు పెద్ద ఎత్తున పాల్గొన్నారు.

ఎన్నికల విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలి



మాట్లాడుతున్న ఆర్ఓ, జేసీ గణేష్‌కుమార్

కమలాపురం : త్వరలో జరగనున్న సాధారణ ఎన్నికల్లో సిబ్బంది ప్రతి క్షణం అప్రమత్తంగా ఉండి మీకు కేటాయించిన విధులను సమర్థవంతంగా నిర్వర్తించాలని జేసీ, నియోజకవర్గ రిటర్నింగ్ అధికారి గణేష్ కుమార్ తెలిపారు. మంగళవారం స్థానిక తహసీల్దార్ కార్యాలయంలో నియోజకర్గంలోని నోడల్, ఎక్స్‌పెండీచర్ తదితర విధులు నిర్వర్తించే సిబ్బందితో సమావేశం నిర్వహించారు. మీకు కేటాయించిన విధుల గురించి చెప్పాలని ప్రశ్నించడంతో సిబ్బంది నుంచి సరైన సమాధానం రాలేదు. దీనిపై అసహనం వ్యక్తం చేసిన జేసీ మీ విధుల పట్ల అవగాహన పెంచుకుని రావాలన్నారు. మీకు ఇచ్చిన మెటీరియల్ చదివి మీ విధులు పూర్తిగా తెలుసుకోవాలన్నారు. మీకు మినిమం ఐడియా అయినా ఉండాలని, బేసిక్స్ తెలుసుకుని రావాలన్నారు. నా మాట కఠినంగా ఉంటుందని, మీ మనోభావాలు దెబ్బతింటాయి అనుకుంటే ఇతర నియోజకవర్గాలకు వెళ్లవచ్చునన్నారు. కార్యక్రమంలో సీఐ రామకృష్ణారెడ్డి, శంకర్‌నాయక్, ఎన్నికల సిబ్బంది పాల్గొన్నారు.

సచివాలయ వ్యవస్థతో ఇంటి వద్దకే పాలన



మహిళతో మాట్లాడుతున్న ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి

కొండాపురం : దేశంలోనే ఎక్కడాలేని విధంగా సచివాలయ వ్యవస్థతో వలంటీర్ల ద్వారా ఇంటి వద్దకే పాలన అందించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగనన్నదేనని జమ్మలమడుగు ఎమ్మెల్యే డాక్టర్ మూలె సుధీర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండలంలోని తాళ్లప్రొద్దుటూరు పునరావాస కేంద్రంలో ఎమ్మెల్యే సుధీర్‌రెడ్డి ఇంటింటికీ తిరుగుతూ ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని ప్రజలను అభ్యర్థించారు. అలాగే నేదరపేట పునరావాస కేంద్రంలో ఎమ్మెల్సీ రమేష్ యాదవ్ పర్యటించి ఫ్యాన్ గుర్తుకే ఓటు వేయాలని అభ్యర్థించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ కోవిడ్ వంటి పరిస్థితుల్లోనూ ఆర్థిక ఇబ్బందులు ఉన్నా పేదల కోసం అమలు చేసిన సంక్షేమ ఫలాలు ఆగకుండా జగనన్న అందించాడన్నారు. మహిళలకు వైఎస్సార్ చేయూత, వైఎస్సార్ ఆసరా, అమ్మ ఒడి పలు సంక్షేమ ఫలాలను జగనన్న తీసుకు వచ్చాడన్నారు. ఎన్నికల సమయంలో తప్పుడు హామీలతో టీడీపీనాయకలు మీ ముందుకు వస్తున్నారని వారిని నమ్మవద్దు అన్నారు. రాబోయే ఎన్నికల్లో టీడీపీ, జగనసేన, బీజేపీ ముడు పార్టీలు జత కట్టి మీ ముందుకు మోస పూరిత హామీలతో వస్తున్నారని వారికి ఓటుతో తగిన బుద్ధిచెప్పాలన్నారు. కార్యక్రమంలో వైఎస్సార్‌సీపీ మండల నాయకుడు చింతా రాజారెడ్డి, మండల కన్వీనర్ జగదీశ్వర్‌రెడ్డి, జెసీఎస్ కన్వీనర్ ఆర్.హరినారాయణరెడ్డి, రహంతుల్లా, పెద్దన్న, గుర్రప్ప, ఉపమండలాధ్యక్షుడు చంద్రశేఖర్‌రెడ్డి, జి.విజయ్‌భాస్కర్‌రెడ్డి, కుమ్మెత నాగేశ్వర్‌రెడ్డి, ఎన్. భాస్కర్‌రెడ్డి, పెద్దిరెడ్డి, శేఖర్, మునిరెడ్డి, మండలయూత్ కన్వీనర్ లక్ష్మికాంత్‌రెడ్డి, ప్రతాప్‌రెడ్డి, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు

మహిళల ఆర్థికాభివృద్ధే ప్రభుత్వ ధ్యేయం



మాట్లాడుతున్న జెడ్పీటీసీ సభ్యుడు నరేష్ రామాంజులురెడ్డి



వేంపలెలో మాట్లాడుతున్న జడ్పీటీసీ రవికుమార్‌రెడ్డి

చెన్నూరు : మహిళలు అన్నిరంగాలలో ఆర్థికాభివృద్ధి సాధించాలన్నదే ప్రభుత్వ లక్ష్యమని జెడ్పీటీసీ సభ్యుడు నరేష్ రామాంజులురెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పంచాయతీ కార్యాలయంలో నిర్వహించిన నాలుగో విడత చేయూత కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. వైఎస్సార్‌సీపీ ప్రభుత్వంలో మహిళలకు అత్యున్నత స్థానం కల్పించిన ఘనత ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికే దక్కుతుందన్నారు. రాబోవు సార్వత్రిక ఎన్నికల్లో అన్ని పార్టీలు ఏకమై వస్తున్నాయని వాటికి మహిళలే బుద్ధిచెబుతారన్నారు. మండలంలో నాలుగో విడత చేయూత పథకం ద్వారా 1761 మంది అక్కా చెల్లెమ్మలకు రూ.3,30,19000ల మెగా చెక్కును ఆయన మహిళలకు అందిచారు. కార్యక్రమంలో వైఎస్సార్ సీపీ జిల్లా ఉపాధ్యక్షుడు గుమ్మా రాజేంద్రప్రసాద్ రెడ్డి, రాష్ట్ర సోషల్ వెల్ఫేర్ అధ్యక్షుడు పులిసునీల్‌కుమార్, ఎంపీపీ చీర్ల సురేష్‌యాదవ్, వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ జీఎన్ భాస్కర్‌రెడ్డి, ఆర్‌పీఎస్ఆర్, గణేష్ రెడ్డి, ముదిరెడ్డి సుబ్బారెడ్డి, అల్లిశ్రీరామ మూర్తి, గుమ్మల్ల మధుసూదన్‌రెడ్డి, ఆర్ఎస్ఆర్, సర్పంచ్‌లు, ఏపీఎం గంగాధర్, ఎంపీడీఓ సుబ్రహ్మణ్యం శర్మ, పెద్ద ఎత్తున డ్వాక్రా మహిళలు పాల్గొన్నారు.

వేంపల్లె : మహిళలు ఆర్థికంగా ఎదగాలన్నదే ప్రభుత్వ ధ్యేయమని వేంపల్లె జడ్పీటీసీ రవికుమార్ రెడ్డి, మండల కన్వీనర్ చంద్రఓబుల్‌రెడ్డి, ఎంపీపీ లక్ష్మిగాయత్రీలు తెలిపారు. మంగళవారం స్థానిక ఉర్దూగర్ షాదీఖానాలో వైఎస్సార్ చేయూత పథకం 4వ విడత సంబంధించి మెగా చెక్కును అందించారు. అనంతరం మహిళలందరూ ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వైఎస్సార్ చేయూత పథకం ద్వారా మండల వ్యాప్తంగా 2666 మంది లబ్ధిదారులు రూ.4.99 కోట్లు మహిళలకు ఖాతాల్లో జమైందన్నారు. ప్రతి ఏడాది రూ.18750ల చొప్పున నాలుగు సంవత్సరాలకు గాను రూ.75000 మహిళల ఖాతాల్లో జమవుతుందన్నారు. కార్యక్రమంలో ఎంపీడీఓ దివిజాసంపతి, ఏపీఎం బాలస్వామి, ఎంపీటీసీలు కటిక చంద్రశేఖర్, బాబా షరీఫ్, రహంతుల్లా ఖాన్, భారతి, మని గోపాల్‌రెడ్డి, మహిళలు పాల్గొన్నారు.

పులివెందులకు గ్రేడ్-1 మున్సిపాలిటీగా ఆమోదం

పులివెందుల టౌన్ : పులివెందులను గ్రేడ్–1 మున్సిపాలిటీగా రాష్ట్ర ప్రభుత్వం ఆమోదించడం పట్ల రాష్ట్ర ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డికి ప్రత్యేక ధన్యవాదాలు తెలిపినట్లు మున్సిపల్ ఇన్‌చార్జి వైఎస్ మనోహర్‌రెడ్డి, చైర్మన్ వరప్రసాద్‌లు తెలిపారు. మంగళవారం స్థానిక మున్సిపల్ కార్యాలయంలో మున్సిపల్ కమిషనర్ రమణారెడ్డి అధ్యక్షతన కౌన్సిల్ హాల్‌లో కౌన్సిల్ సమావేశం నిర్వహించి వారు మాట్లాడారు.

గతంలో కూడా మన మున్సిపాలిటీకి కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుంచి ఎన్నో అవార్డులు వచ్చాయన్నారు. ఎన్నికలు సమీపిస్తున్న తరుణంలో ఆయా వార్డుల్లోని కౌన్సిలర్లు నేటి నుంచి ప్రచారం నిర్వహించాలన్నారు. వార్డుల్లో నెలకొన్న సమస్యలను గుర్తించి అధికారులతో చర్చించి ఎప్పటికప్పుడు పరిష్కరించాలన్నారు. అనంతరం పలు అభివృద్ధి పనులు, కార్యక్రమాలకు సంబంధించి కౌన్సిలర్లు ఆమోదం తెలిపారు. కార్యక్రమంలో వైస్ చైర్మన్ హఫీజ్, కౌన్సిలర్లు, మున్సిపల్ అధికారులు పాల్గొన్నారు.

ఫ్యాక్షనిజాన్ని ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారనడం విడ్డూరం

విలేకరుల సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు



కమలాపురంలో మాట్లాడుతున్న వైఎస్సార్ సీపీ నాయకులు

కమలాపురం : మండలంలోని పెద్దచెప్పలిలో టీడీపీలోని పుత్తా, సాయి వర్గీయుల మధ్య జరిగిన ఘర్షణలో కమలాపురం ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఫ్యాక్షనిజాన్ని ప్రోత్సహిస్తున్నారని టీడీపీ నాయకులు పేర్కొనడం విడ్డూరంగా ఉందని వైఎస్సార్ సీపీ మండల కన్వీనర్ ఉత్తమారెడ్డి, డీసీఎంఎస్ జిల్లా ఉపాధ్యక్షుడు రాజుపాలెం సుబ్బారెడ్డి, జడ్పీటీసీ సుమిత్రా రాజశేఖర్‌రెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక వైఎస్సార్ సీపీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో వారు మాట్లాడారు. ఆదివారం పెద్దచెప్పలిలో పుత్తా, సాయి వర్గాల మధ్య ఘర్షణ జరిగిందని, అయితే ఈ ఘర్షణకు ఎలాంటి సంబంధం లేని తమ పార్టీకి చెందిన జంభాపురం సర్పంచ్ ఇందిరెడ్డి శ్రీనువాసులరెడ్డి తన గ్రామానికి వెళ్తుండగా దారిలో కాపు కాచి అతనిపై టీడీపీ వర్గీయులు దాడి చేసి చావు దెబ్బలు కొట్టడం హేయమన్నారు. చికిత్స పొందుతున్న అతడిని పరామర్శించేందుకు ఎమ్మెల్యే రిమ్స్‌కు వెళ్లారన్నారు. వాస్తవాలు తెలుసుకోకుండా టీడీపీ నాయకులు ఫ్యాక్షనిజాన్ని ఎమ్మెల్యే ప్రోత్సహిస్తున్నారని ప్రకటనలు ఇవ్వడం హాస్యాస్పదంగా ఉందన్నారు. ఫ్యాక్షనిజాన్ని ఎవరు ప్రోత్సహిస్తున్నా రనేది ప్రజలందరికి తెలుసన్నారు. మంచి మార్గంలో ప్రజలను దగ్గరకు తీసుకోవాలే గాని ఇలా దాడులు చేసి భయభ్రాంతులకు గురి చేస్తే ప్రజలు దగ్గరవరని టీడీపీ నాయకులు గమనించాలని వారు హితవు పలికారు. సమావేశంలో వైఎస్సార్ సీపీ నాయకులు రామసుబ్బారెడ్డి, గండి భాస్కర్, మల్లికార్జునరెడ్డి, విజయేంద్రారెడ్డి, దాసరి సురేష్, కొండారెడ్డి తదితరులు పాల్గొన్నారు.

పెండ్లిమర్రిలో..

పెండ్లిమర్రి : కమలాపురం ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్ రెడ్డి ఫ్యాక్షన్ ను ప్రోత్సహిస్తున్నాడని టీడీపీ నాయకులు విమర్శలు చేయడం తగదని జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డిలు తెలిపారు. మంగళవారం కొత్తగంగిరెడ్డిపల్లెలో వారు విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. టీడీపీ నాయకులు, మాజీ టీడీపీ నాయకులు కొట్టుకుని ఎమ్మెల్యే ఫ్యాక్షన్ ప్రోత్సహిస్తున్నాడని ఆయన మీద నింద మోపడం సిగ్గు చేటన్నారు. కార్యక్రమంలో సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, వైఎస్సార్‌సీపీ నాయకులు పాల్గొన్నారు.

వీరపునాయునిపల్లెలో..

వీరపునాయునిపల్లె : కొంత మంది తెలుగుదేశం నాయకులు ఎమ్మెల్యే రవీంద్రనాథ్‌రెడ్డి ఫ్యాక్షన్ ప్రోత్సహిస్తున్నాడని ఆరోపనలు చేయడం మంచి పద్ధితి కాదని మండల అధ్యక్షుడు కల్లూరు రఘునాథరెడ్డి తెలిపారు. మంగళవారం స్థానిక పార్టీ కార్యాలయంలో నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడారు. రవీంద్రనాథ్‌రెడ్డి రెండు పర్యాయాలు ఎమ్మెల్యేగా గెలవడం జరిగిందని ఎక్కడా ఘర్షనలకు పాల్పడిన దాఖలాలు లేవన్నారు. వాస్తవాలు తెలుసుకుని మాట్లాడాలని సూసించారు. ప్రజలతో మంచిగా ఉంటే ఓట్లు వేస్తారని గొడవలు సృష్టిస్తే ఓట్లు వేయరన్నారు. కార్యక్రమంలో యరమలపల్లె సర్పంచు సౌజన్యకుమార్‌రెడ్డి, మాజీ ఎంపీటీసీ సోగలపల్లె రవి, ఉరుటూరు వెంకటరామిరెడ్డి, చంద్రారెడ్డి, పుల్లారెడ్డి, బ్రహ్మానందరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

చింతకొమ్మదిన్నెలో..

చింతకొమ్మదిన్నె : రౌడీ రాజకీయాలకు కాలం చెల్లిందని సీకేదిన్నె మండల కన్వీనర్ గూడా ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం రింగురోడ్డులోని వైఎస్ఆర్ సీపీ పార్టీ కార్యాలయంలో ఆయన విలేఖరుల సమావేశంలో మాట్లాడారు. పెద్ద చెప్పలిలో టీడీపీ నాయకులు టీడీపీ నాయకులే కొట్టుకుని కమలాపురం ఎమ్మెల్యేపై నిందలు వేయడం హాస్యాస్పదం అన్నారు. ప్రజలు రౌడీలకు అధికారాన్ని కట్టపెట్టేందుకు సిద్ధంగా లేరన్నారు. కార్యక్రమంలో కో కన్వీనర్ కళాయాదవ్, ఈడిగ కార్పొరేషన్ డైరెక్టర్ కృష్ణయ్య, యూత్ కన్వీనర్ ఈశ్వర్‌రెడ్డి, ఉప సర్పంచ్ లక్కిరెడ్డి రమణారెడ్డి, ఎంపీటీసీ నారే నాగరాజు, సుబ్బరాయుడు, సదానందరెడ్డి, మొయిద్దీన్, తదితరులు పాల్గొన్నారు.

సంక్షేమ పథకాల కోసం ఫ్యాన్ గుర్తుకు ఓటేయండి



కొత్తగంగిరెడ్డిపల్లెలో ప్రచారం చేస్తున్న డాక్టర్ రమ్యతారెడ్డి

పెండ్లిమర్రి : రాష్ట్రంలో అభివృద్ధి–సంక్షేమ పథకాలు కావాలంటే ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డిని ఆశీర్వదించాలని ఎమ్మెల్యే పి.రవీంద్రనాథ్‌రెడ్డి కుమార్తె డాక్టర్ రమ్యతారెడ్డి ప్రజలను కోరారు. మంగళవారం కొత్తగంగిరెడ్డిపల్లె గ్రామ పంచాయతీలోని కొత్తగంగిరెడ్డి, తువ్వపల్లె, అగ్రహారం, సోగాల్‌పల్లె గ్రామాలల్లో ఆమె ఇంటింటికి తిరిగి ఫ్యాన్ గుర్తుకు ఓటు వేయాలని ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ దేశంలో ఎక్కడాలేని విధంగా అమలు చేసి సంక్షేమ పథకాలు ప్రతి గడప చేరాలంటే జగనన్నను మరోసారి సీఎంను చేసుకోవాల్సిన బాధ్యత మనందరిపైన ఉందన్నారు. గత ప్రభుత్వంలో ప్రజలకు సంక్షేమ పథకాలు రావాలంటే జన్మభూమి కమిటీల ద్వారా లంచాలు తీసుకుని ఇచ్చేవారన్నారు. ఈ ప్రభుత్వంలో వలంటీర్ వ్యవస్థ ద్వారా అర్హత ఉన్న ప్రతి ఒక్కరికి పార్టీలకు అతీతంగా లంచాలు లేకుండా ప్రతి గడపకు పథకాలు చేరాయన్నారు. రాబోయే ఎన్నికల్లో ఫ్యాన్ గుర్తుకు ఓటు వేసి ఎంపీ అభ్యర్థి వైఎస్ అవినాష్‌రెడ్డిని, ఎమ్మెల్యే అభ్యర్థి పి.రవీంద్రనాథ్‌రెడ్డిని అత్యధిక మెజార్టీతో గెలిపించాలని కోరారు. కార్యక్రమంలో జెడ్పీ వైస్ చైర్మన్ బాలయ్య, మండల కన్వీనర్ చంద్రారెడ్డి, ఎంపీపీ వరలక్ష్మి, వ్యవసాయ సలహా మండలి అధ్యక్షుడు రమణారెడ్డి, జెసీఎస్ కన్వీనర్ అమర్‌నాథ్‌రెడ్డి, పొలతల చైర్మన్ నాగమల్లారెడ్డి, సింగల్ విండో అధ్యక్షుడు నాగేంద్రారెడ్డి, ఎంపీటీసీ రామతులసి, వైఎస్సార్‌సీపీ నాయకులు సుదర్శన్‌రెడ్డి, మోహన్‌రెడ్డి, శ్రీను, శ్రీనువాసులు, గంగాధర్‌రెడ్డి, విశ్వనాథ్‌రెడ్డి, శ్రీనువాసులురెడ్డి పాల్గొన్నారు.

జగనన్న ఆరోగ్య సురక్షను సద్వినియోగం చేసుకోవాలి

సింహాద్రిపురం : జగనన్న ఆరోగ్య సురక్ష శిబిరాలను సద్వినియోగం చేసుకోవాలని మార్కెట్‌యార్డు చైర్మన్ రామ్మోహన్‌రెడ్డి తెలిపారు. మంగళవారం మండల కేంద్రంలోని సచివాలయంలో ఏర్పాటు చేసిన రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష కేంద్ర శిబిరాలను ఎంపీడీఓ సల్మాన్‌రాజుతో ఆయన పరిశీలించి మాట్లాడారు. కార్యక్రమంలో సర్పంచ్ రామ్మోహన్, ఎంపీటీసీ ముల్లా జాఫర్, వైద్య బృందం పాల్గొన్నారు.

ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించుకోవాలి

చెన్నూరు : వ్యవసాయ కార్యాలయంలో మంగళవారం రెండవ రోజు రైతు శిక్షణ కార్యక్రమంలో శాస్త్రవేత్త డాక్టర్ ఏ.వీరయ్య మాట్లాడారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రకృతి వ్యవసాయాన్ని పెంపొందించడానికి వివిధ పథకాల ద్వారా ఎంతో కృషి చేస్తున్నాయని రైతులు వీటిని సద్వినియోగం చేసుకోవాలన్నారు.

బీటెక్ రవి చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటు

- అవినీతిపై విచారణకు మేము సిద్ధం – మీరు సిద్ధమేనా?
- మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్



మీడియాతో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్

పులివెందుల టౌన్ : టీడీపీ నాయకులు బీటెక్ రవి అడ్డగోలుగా చౌకబారు రాజకీయాలు చేయడం సిగ్గుచేటని, అవినీతిపై విచారణకు మేము సిద్ధం – మీరు సిద్ధమేనా అని మున్సిపల్ చైర్మన్ వరప్రసాద్ సూటిగా ప్రశ్నించారు. మంగళవారం స్థానిక వైఎస్ రాజారెడ్డి భవన్(పాత ఎమ్మెల్యే) కార్యాలయంలో వైఎస్సార్‌సీపీ నాయకులతో కలసి మీడియా సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విమర్శ చేసేటప్పుడు అవగాహన లేకుండా చదువురాని వ్యక్తిగా బాధ్యతా రాహిత్యంగా మాట్లాడటం ఏమిటన్నారు. ముఖ్యమంత్రి వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి కేవలం ప్రభుత్వ ఆసుపత్రిని మాత్రమే ప్రారంభించడం జరుగుతుందన్నారు. దాదాపు రూ.3 వందల కోట్లు ఖర్చుపెట్టి మెడికల్ కళాశాలను ఏర్పాటు చేశారని, ఆగస్టులో దీనిని ప్రారంభిస్తారన్నారు. టీడీపీ నాయకులు ఒక సారి మెడికల్ కళాశాలను పరిశీలించి ఐసీయూ, సిటీ స్కాన్, ల్యాబ్ అన్ని రకాల వసతులతో కూడిన ఆసుపత్రిని చూడాలన్నారు. నేషన్ మెడికల్ కౌన్సిల్ ద్వారా సర్టిఫై చేసి మెడికల్ కళాశాలను ప్రారంభిస్తారన్నారు. ఇవేవి తెలుసుకోకుండా బీటెక్ రవి మాట్లాడటం సిగ్గుచేటన్నారు. టీడీపీ ప్రభుత్వం అధికారంలో ఉన్నప్పుడు సొంత ఊరికి ఏమిచేశారో ఆలోచించాలన్నారు. మీ ప్రభుత్వంలో ఉపాధి హామీపథకంలో నీరు–చెట్టుద్వారా ఎంత నీరు కార్చారో ప్రజలందరికి తెలుసన్నారు. దీనిపై ఏవిచారణకైనా మేము సిద్ధంగా ఉన్నామన్నారు. నీరు–చెట్టు మీద విచారణ చేయండి..మా ప్రభుత్వంలో చేసిన అభివృద్ధి పనులపై విచారణ జరపండి. టీడీపీ హయాంలో మెటీరియల్ కాముస్ ద్వారా రూ.18 వందల కోట్లు నీరు–చెట్టు హామీ డబ్బులను మళ్లించి మీరు జేబులు నింపుకున్నారన్నారు. దీనికోసం విచారణకు రండి మేము నిరూపిస్తామన్నారు. శంకర్‌రెడ్డి బయటకు వచ్చారు..రంజుగా ఉంటుందని చౌకబారు రాజకీయాలు చేస్తున్నారని విమర్శించారు. పులివెందులలో ఏర్పాటైన మెడికల్ కళాశాల, ఉలిమెల్ల లేక్ ఫ్రంట్ వివ్, మిని సెక్రటరియేట్, ఆదిత్యబిర్ల, సెంట్రబోలేవార్డులాంటి వాటిని చూసి మాట్లాడండి. ప్రజలు స్వాగతిస్తుంటే మేము వచ్చాక సెంట్రల్‌బోలే వార్డును తీసివేస్తామని బీటెక్ రవి మాట్లాడుతున్నారని..రండి ప్రజలు మీకు ఎలా సమాదానం చెబుతారో తెలుస్తుంది. కార్యక్రమంలో బలిజ సంఘ అధ్యక్షుడు గూడూరు గురుప్రసాద్, అంకాలమ్మ ఆలయ చైర్మన్ నాగేంద్రప్రసాద్, జేసీఎస్ ఇన్‌చార్జి చంద్రమౌళి, వైఎస్సార్ సీపీ నాయకులు వీరారెడ్డి, ప్రశాంత్, సోపాలవీరా, బాలయ్య, నాగరాజు, చలపతి, పద్మనాభరెడ్డి, డేనియల్‌బాబు, సంపత్, కుళ్లాయప్ప, శ్రీరాములు, తదితరులు పాల్గొన్నారు.